
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY
జగిత్యాల
జిల్లా వార్తలు
5★★
మంగళవారం 22 ఏప్రిల్ 2025



అన్నదాతకు 'గుర్తింపు'



- ఆధార్ తరహాలో 14 అంకెలతో యూనిక్ కోడ్
- నేటి నుంచి శ్రీకారం
- ఇప్పటికే అధికారులకు శిక్షణ పూర్తి
- జిల్లాలో 4.48 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం

జగిత్యాల, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): అన్నదాత సమగ్ర సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పొందుపరచాలని కేంద్రం నిర్ణయించింది. ప్రతీ రైతుకు ఆధార్ మాదిరిగా 14 అంకెల ప్రత్యేక సంఖ్యను కేటాయిస్తూ గుర్తింపు కార్డుల జారీకి చర్యలు చేపడుతోంది. ఈనెల 22వ తేదీ నుంచి ఈప్రక్రియకు శ్రీకారం చుట్టనుంది. దీనికి సంబంధించి ఇప్పటికే అధికారులకు శిక్షణ సైతం పూర్తయింది. ఇందులో భాగంగా జగిత్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రైతుల పూర్తి వివరాలను వ్యవసాయశాఖ అధికారులు సేకరించనున్నారు. జిల్లా వ్యాప్తంగా 4,48,073 ఎకరాల సాగు విస్తీర్ణం ఉంది. సుమారు 2,32,492 మంది రైతులున్నారు.

● రైతు సమగ్ర వివరాలు ఒకే చోట...

రైతుల సమగ్ర వివరాలను ఒకే చోట పొందుపరచాలని కేంద్రం నిర్ణయించింది. ప్రతీ రైతు పూర్తి డేటాను సేకరించి 14 అంకెల ప్రత్యేక నంబరును కేటాయించనుంది. ఈ నంబర్ క్లిక్ చేస్తే చాలు రైతు పేరు, ఇతర వివరాలు ఇట్టే తెలిసిపోతాయి. సర్వే నంబర్లు, రైతు స్వగ్రామం, భూమి ఏ ప్రాంతాల్లో ఎంత ఉంది..అది సారవంతమైనదేనా..? ఆ భూమి ఏ పంటలకు అనువైనది...దానిపై సందరు రైతుకు బ్యాంకు ఎంత అప్పు ఇవ్వొచ్చు..అంతే కాకుండా సబ్సిడీ వ్యవసాయ పరికరాలు, రసాయన ఎరువలతో పాటు పీఎం సమ్మాన్ నిధి, పంట నష్ట పరిహారం తదితరపూర్తి వివరాలను అందులోపే పొందుపరచనున్నారు. ఇక నుంచి బ్యాంకు రుణం కోసం పట్టా పాస్‌బుక్, ఇతర పత్రాలను అధికారులకు చూపించాల్సిన అవసరముండదు. కేవలం రైతుకు కేటాయించిన యూనిట్ నంబరును సదరు అధికారికి చెబితే సరిపోతుంది. ఇందుకు సంబంధించి ఈనెల 15వ తేదీన హైద్రాబాద్‌లో జిల్లాకు చెందిన ఇరువురు అధికారులకు శిక్షణ ఇచ్చారు. వారు ఇటీవల జిల్లాలో ఏఈఓలు, ఏఓలతో పాటు ఇతర అధికారులకు వివరించారు. కాగా ఈనెల 22వ తేదీ నుంచి అయా గ్రామాల రైతులు వారి పట్టాపాస్ పుస్తకం, ఆధార్ కార్డుతో పాటు ఫోన్ నంబరును మండల వ్యవసాయ శాఖ అధికారికి ఇవ్వాల్సి ఉంటుంది. రైతుల డేటాను

● కేంద్ర ప్రభుత్వ పథకాలకు మాత్రమే..

రైతు యూనిక్ సంఖ్యను పొందేందుకు ఆధార్ కార్డుతో పాటు దానితో అనుసంధానించిన మొబైల్ నంబర్, భూ యాజమాన్య పాస్ పుస్తకం జిరాక్స్‌లను కలిగియుండాల్సి ఉంటుంది. వీటి ఆధారంగా ఆయా క్లస్టర్ల పరిధిలోని వ్యవసాయ విస్తరణాధికారులు రైతులకు గుర్తింపు సంఖ్యలు కేటాయిస్తారు. అయితే రాష్ట్ర ప్రభుత్వ పథకాలు రైతుభరోసా, రైతు రుణ మాఫీ తదితరాలకు ఈ గుర్తింపు సంఖ్యలకు ఎలాం టి సంబంధం ఉండదని సంబంధిత అధికారులు అంటున్నారు. కేవలం కేంద్ర ప్రభుత్వం పథకాలకు మాత్రమే దీనిని ప్రామాణికంగా తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

● పీఎం కిసాన్‌కు తప్పనిసరి...

రెవెన్యూశాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరాలను రైతు ఆధార్ సంఖ్యతో అనుసంధానం చేయటం ద్వారా యూనిక్ కోడ్‌ను రూపొందిస్తారు. 14 అంకెలతో కూడిన విశిష్ట సంఖ్యకు ఏ రకమైన చట్టబద్ద యాజమాన్య హక్కుల కల్పించదు. కేవలం రెవెన్యూశాఖ వద్ద నున్న భూ యాజమాన్య వివ రాలను ప్రామాణికంగా తీసుకొని రైతులకు గుర్తింపు సంఖ్య కేటాయిస్తారు. పీఎం కిసాన్ సమ్మాన్ పథకం లబ్ధిదారులకు తదుపరి విడత సొమ్ములు జమచేసేం దుకు ఈ-ఫార్మర్ రిజిస్ట్రీని ప్రామాణికంగా తీసుకోవాలని కేంద్రం మార్గదర్శకాలు వెలువరించింది.

పూర్తిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసిన తర్వాత సదరు ఫోన్‌కు 14 అంకెల గల ఐడీ నంబర్ వస్తోంది. దానిని రైతు భద్రంగా ఉంచుకోవాలి. రుణం కొరకు బ్యాంకు వెళ్లినా, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పడక పోయినా, సంబంధిత అధికారికి ఈ నంబరు చెబితే సరిపోతుంది.

● ప్రయోజనాలు ఇలా..

భూ కమతాలను యూనిక్ కోడ్ కేటాయించడం అంటే భూమికి ప్రత్యేక గుర్తింపు నిచ్చినట్లవుతుందని అంటున్నారు. ఇది భూ యజమాని, స్థానం, విస్తీర్ణం, మొదలైన వివరాలను సులభంగా గుర్తించేందుకు ఉపయోగపడుతుంది. బూమి ఉపయోగాన్ని నిర్ధారించే అవకాశాలున్నాయి. ఆక్రమణలు, అక్రమ కట్టడాలను నివారించడానికి సహాయపడే అవకాశాలున్నాయి. విశిష్ట గుర్తింపు సంఖ్యల వల్ల భూములను బ్యాంకింగ్,

మిగతా 8లో

లక్ష్యం మేరకు సీఎంఆర్ పూర్తి చేయాలి

-కలెక్టర్ సత్యప్రసాద్



మాట్లాడుతున్న కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ లక్ష్యం మేరకు సీఎంఆర్ పూర్తి చేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో సీఎంఆర్ చెల్లింపులపై బాయిల్డ్ రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 వానాకాలం సీజన్‌కు సంబంధించిన సీఎంఆర్ చెల్లింపులు రోజువారీ లక్ష్యం ప్రకారం అందించాలన్నారు. ఎఫ్‌సీఐ, ఎస్‌డబ్ల్యూసీ గోదాంలలో అవసరమైన స్థలాన్ని ఏర్పాటు చేశామన్నారు. ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా అధికారులు జరపాలన్నారు. ఎప్పటికప్పుడు కేంద్రాలను పర్యవేక్షిస్తూ నివేదికలను సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ అధికారులు, పారా బాయిల్డ్ రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్, 21 (ఆంధ్రజ్యోతి) : ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. సోమవారం మండలంలోని విట్టంపేట, మెట్లచిట్టాపూర్ గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కుప్పలు, రికార్డులు, ట్రిక్సోటిలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రికల్ తూకం మిషన్‌లను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. అనంతరం సత్తక్కపల్లిలోని కొనుగోలు కేంద్రాన్ని డీఆర్డీవో పీడీ రఘువరన్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, డీఆర్డీవో పీడీ రఘువరన్, తహసీల్దార్ శ్రీనివాస్, ఏవో దీపిక, ఆర్‌ఐలు ఉమేష్, కాంతయ్య, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

-ఎస్పీ అశోక్ కుమార్



ఫిర్యాదు దారులతో మాట్లాడుతున్న ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల క్రైం, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): గ్రీవెన్స్ డే కార్యక్రమంతో బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యల చేపడుతున్నట్లు ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 13 మంది అర్జిదారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు.

అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి పోలీస్ అధికారులు వినతులు స్వీకరించాలన్నారు. ఫిర్యాదులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. బాధితుల ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు ఎస్పీ వివరించారు.

జేఎన్‌టీయూ కళాశాల ప్రిన్సిపాల్‌గా సురేష్‌కుమార్

కొడిమ్యాల, ఏప్రిల్21: కొడిమ్యాల మండలం నాచుపల్లి జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ డాక్టర్ జె. సురేష్‌కుమార్ సోమవారం బాధ్యతలను స్వీకరించారు. సురేష్‌కుమార్ ఇంతకుముందు హైదరాబాద్ జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో సీనియర్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. సురేష్‌కుమార్‌ను ప్రిన్సిపాల్‌గా నియామకం చేస్తూ వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వర్‌రావు గత నెల 28న ఉత్తర్వులను జారీ చేశారు.

చెరువు కబ్జా చేస్తున్నారని ఆర్డీవోకు పిర్యాదు

జగిత్యాల అర్బన్/రూరల్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల పట్టణంలోని గంగపుత్రులకు ఉపాధినిస్తున్న తిమ్మాపూర్ చెరువు మత్తడిని కొందరు ఆక్రమించుకుంటున్నారని గంగపుత్ర సంఘం నాయకులు సోమవారం జగిత్యాల ఆర్డీవో మధుసూదన్‌కు ఫిర్యాదు చేశారు. పట్టణంలోని ఐదు వందల కుటుంబాలకు ఆధారమైన చెరువును ఆక్రమించడం వల్ల చెరువు విస్తీర్ణం తగ్గిపోయి తమ కుటుంబాలు రోడ్డున పడుతాయని ఆర్డీవోకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. చెరువు కబ్జా విషయమై ఇప్పటికే పలు సార్లు రెవెన్యూ, నీటి పారుదలశాఖ అధికారులకు విన్నవించి నప్పటికీ చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిం చారు. గంగపుత్రుల ఉపాది అవకాశాలను కోల్పోయేలా మత్తడిని ఆక్రమించుకున్న వారిపై తగు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని ఆర్డీవోకు ఇచ్చిన ఫిర్యాదులో గంగపుత్ర సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గంగపుత్ర సంఘం నాయకులు ఎస్.నర్సింగారావు, నర్సయ్య, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

జగిత్యాల అగ్రికల్చర్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా అందించేలా చూడాలని కోరుతూ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ కలెక్టర్ సత్యప్రసాద్‌కు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఈ నెల 18,19 తేదీలలో ఈదురుగాలులు, వడగండ్ల వర్షాలకు జిల్లాలో భారీ నష్టం జరిగిందన్నారు. 12,050 మంది రైతులకు చెందిన 11491.20 ఎకరాల్లో పంటనష్టం జరిగిందని అధికారులు అంచనా వేశారన్నారు. కానీ వాస్తవంగా 20వేల ఎకరాల వరకు పంట నష్టం జరిగినట్లు సమాచారం ఉందన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో వరి,మామిడి, నువ్వులు, సజ్జలు, మొక్కజొన్న పంటలు పూర్తిగా నేలకొరగడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని వ్యవసాయ, రెవెన్యూ అధికారులతో మరోసారి సర్వే చేయించి నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి నివేదించాలన్నారు.

లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులకు నష్టాలతో రూపాయి వచ్చే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం ఎకరానికి కనీసం రూ.50వేలు నష్టపరిహారం అందించేలా చూడాలన్నారు. రైతులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వానికి మీ ద్వారా వాస్తవ పంట నష్ట అంచనా తయారు చేసి పంపాలని లేఖలో ఎంపీ కోరారు.

కాంట్రాక్ట్ అధ్యాపకులకు న్యాయం చేయాలి



అధ్యాపకులకు సంఘీభావం తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

కొడిమ్యాల, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): కాంట్రాక్ట్ అసిస్టెంట్ అధ్యాపకులకు న్యాయం చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ అన్నారు. సోమవారం కొడిమ్యాల మండలంలోని నాచుపల్లి జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల ఎదుట రెండవ రోజు సోమవారం కొనసాగిన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిరవధిక సమ్మెలో ఆయన పాల్గొని వారికి సంఘీభావం ప్రకటించారు. కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు మండు టెండలో కాళ్లకు చెప్పులు లేకుండా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంట్రాక్ట్ జేఎల్, పీఎల్, డీఎల్, క్రమబద్ధీకరించామని తెలిపారు. ప్రభుత్వం మారడంతో ప్రక్రియ నిలిచిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం జీవో నం.21 విడుదల చేసి ప్రత్యక్ష నియామకాలు చేపట్టి కాంట్రాక్ట్ అధ్యాపకులకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే వెంట మండల బీఆర్ఎస్ నాయకులు పునుగోటి కృష్ణారావు, రాజేందర్, నరేందర్‌రెడ్డి, అంజన్‌కుమార్ తదితరులు ఉన్నారు.

రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు



ధాన్యం తేమను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్, 21 (ఆంధ్రజ్యోతి) : కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులను ఇబ్బందులు పెట్టకుండా ధాన్యం కొనుగోళ్లను త్వరగా చేపట్టాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అధికారులకు సూచించారు. సోమవారం మెట్‌పల్లి మండలంలోని సత్తక్కపల్లి, మేడిపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోళ్ల కేంద్రాలను మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కూన గోవర్ధన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు శ్రమించి పండించిన పంటలను దళారులకు విక్రయించి నష్టపో వద్దన్నారు. అకాల వర్షాలు కురుస్తున్నందున కేంద్రాలకు వచ్చిన రైతులను ఇబ్బందుల పెట్టకుండా త్వరగా తూకం వేయాలని, వాటిని వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు పంపించాలన్నారు.

కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. వేసవి దృష్ట్యా కేంద్రాల్లో ధాన్యం విక్రయించడానికి వచ్చిన రైతులకు తాగునీరు, నీడ వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, మాజీ సర్పంచ్ కట్టా శ్రీధర్, ఆరేళ్ల రాజాగౌడ్, ఖుతుబ్‌పాషా, ఏపీఎం విమోచన, నాయకులు, నిర్వాహకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పట్టణ చెరువులకు మహర్దశ

- ముస్సిపాలిటీ చెరువుల సుందరీకరణకు నిధులు మంజూరు
- అమృత్ 2.0 పథకం కింద ప్రజారోగ్య, మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పనులు
- మూడు ప్యాకేజీల్లో పనులు
- టెండర్ల నిర్వహణకు కసరత్తు

7

24న జాబ్ మేళా

జగిత్యాల అగ్రికల్చర్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 24న జిల్లా ఉపాధి కల్పన అదికారి కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని జిల్లా ఉపాధి కల్పన అధికారి సత్తెమ్మ తెలిపారు. ప్రీమియం హెల్త్ కేర్ సర్వీస్ సంస్థలో నర్సింగ్, కేర్ టేకర్ ఖాళీల కోసం ఏఎన్ఎం, జీఎన్ఎం మరియు బీఎస్సీ నర్సింగ్‌తో పాటు 10వ తరగతి నుంచి డిగ్రీ చదివిన వారు అర్హులేనన్నారు. ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులు హైదరాబాద్‌లో గల ప్రీమియం హెల్త్ కేర్ సర్వీస్‌లో పని చేయాల్సి ఉంటుందన్నారు. వివరాలకు 9346558339 నంబర్‌లో సంప్రదించాలని ఆమె కోరారు.

బడిబాట కరపత్రం ఆవిష్కరణ

మల్లాపూర్, ఏప్రిల్, 21 (ఆంధ్రజ్యోతి): బడిబాట కరపత్రాన్ని మండల విద్యాధికారి దామోదర్‌రెడ్డి ఆవిష్కరించారు. సోమవారం ముత్యంపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో కరపత్రం ఆవిష్కరించి బడిబాట కార్యక్రమాన్ని మండల విద్యాధికారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ నాయకులు, అధికారులు, మహిళ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల శాశ్వత పరిష్కారానికే భూ భారతి

● అభ్యంతరాలుంటే నేరుగా అధికారులకు అప్పీల్ చేసుకోవాలి-కలెక్టర్ సత్యప్రసాద్



మాట్లాడుతున్న కలెక్టర్ సత్యప్రసాద్

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్21 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలు శాశ్వత పరిష్కారానికి నిపుణుల కమిటీతో అధ్యయనం చేసి భూ భారతి చట్టాన్ని రూపొందించి అమల్లోకి తీసుకొచ్చిందని కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలోని వెల్లుల్ల గ్రామ శివారులోని విదిత్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన భూ భారతిపై అవగాహన సదస్సు నిర్వహించగా ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. భూ భారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలను రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ శ్రీనివాస్‌లు అవగాహన కల్పించారు. చట్టంలోని అంశాలపై రైతులు, ప్రజలు అడిగిన సమస్యలను నివృత్తి చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూముల హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణ కోసం కొత్త చట్టం అమలులో దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందని, ఆర్‌ఓఆర్ తప్పుల సవరణ, సెక్షన్-4, 5, 7ల గురించి అలాగే ఏ సమస్యకి ఎలా అప్పీల్ చేసుకోవాలి అనే అంశంతో పాటు తమకు సరియైన న్యాయం జరగనప్పుడు అభ్యంతరాలను అధికారులకు నేరుగా అప్పీల్ ద్వారా చేసుకోవచ్చన్నారు. ధరణి పోర్టల్లో తప్పుల సవరణకు రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని ఇప్పుడు ఆ ఇబ్బందులు ఉండవన్నారు. జిల్లాలో తొమ్మిది లక్షలకు పైగా సాదా బైనామా పెండింగ్ కేసులు ఉన్నాయని, భూభారతితో పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి వాటికి పరిష్కారం జరుగు తుందన్నారు. కార్యక్రమంలో మెట్‌పల్లి ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్, మున్సిపల్ కమిషనర్ మోహన్, ఎంపీడీవో మహేశ్వర్‌రెడ్డి, ఏవో దీపిక, డీటీ రాజుమహమద్, ఆర్‌ఐలు కాంతయ్య, ఉమేష్ పాల్గొన్నారు.

'నూతన చట్టంతో రైతులకు మేలు'

గొల్లపల్లి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు భూ భారతి చట్టంతో పరిష్కారం అవుతాయని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కోన్నారు. సోమవారం గొల్లపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి ఆర్‌వోఆర్ చట్టం పై అవగాహన సదస్సును నిర్వహించగా ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కలెక్టర్ సత్య ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగాలక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి భూసమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి ఆర్‌వోఆర్ చట్టంను ప్రారంభించామన్నారు. కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతి చట్టంను అమలు చేస్తుందన్నారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్న ట్లయితే ఆర్డీవో కార్యాలయాల్లో ఫిర్యాదుల విభాగంను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ఫిర్యాదు చేసి భూసమస్యలను పరిష్క రించుకో వచ్చన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో మధుసూధన్, తహసీల్దార్ వరందన్, ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిశాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

పట్టణ చెరువులకు మహర్దశ

- మున్సిపాలిటీ చెరువుల సుందరీకరణకు నిధులు మంజూరు
- అమృత్ 2.0 పథకం కింద ప్రజారోగ్య, మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పనులు
- మూడు ప్యాకేజీల్లో పనులు
- టెండర్ల నిర్వహణకు కసరత్తు



సుందరీకరణ కానున్న జగిత్యాల జిల్లా కేంద్రంలోని మోతె చెరువు

జగిత్యాల, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): సహజ సిద్ధమైన నీటి వనరులకు ఏమాత్రం ఇబ్బంది లేకుండా చెరువుల పరిరక్షణ, అభివృద్ధి, సుందరీకరణ పనులపై కేంద్ర, రాష్ట్రాలు దృష్టి సారించాయి. రాష్ట్రంలోని మున్సిపాలిటీల పరిధిలో ఉన్న చెరువుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నాయి. ఇందుకు అమృత్ పథకం 2.0 కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో చెరువులను సుందరీకరణ చేయడానికి శ్రీకారం చుట్టాయి. ప్రజారోగ్య, మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వ ర్యంలో పనులు చేపట్టనున్నారు. ఇందుకు సంబం ధించి డీపీఆర్ (డిటేయిల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్)కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదం తెలిపాయి. ఎంపికైన చెరువులన్నింటికి పనులు చేపట్టడానికి కసరత్తులు చేస్తోంది. మంజూరైన నిధులతో చెరు వు కట్టల బలోపేతం, పూడికతీత, చెత్తా చెదారం తొలగింపు, మురుగు నీరు చేరకుండా ఏర్పాట్లు చేయనున్నారు.

● చెరువులకు ఊపిరి...

మున్సిపాలిటీల్లో గల పలు చెరువులు జీవకళను కోల్పోతున్నాయి. అలాంటి చెరువుల్లో పూడిక తీత, గుర్రపు డెక్క పెరిగి మురుగు కాలువల నుంచి వచ్చే నీటితో చెరువు పరిసరాలు కంపు కొడుతున్నాయి. ఫలితంగా పట్టణప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. ఇందుకు అమృత్ పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుందరీకరణ జరపడానికి ముందుకు వచ్చాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం మేరకు చెరువుల సుందరీకరణ పూర్తయితే పట్టణ ప్రాంతాల్లో గల చెరువులు కొత్త కళను సంతరించుకోనున్నాయి.



జగిత్యాల జిల్లా తాళ్ల చెరువు

● 142 చెరువుల అభివృద్ధి...

రాష్ట్రంలోని 130 మున్సిపాలిటీల్లో గల 142 చెరువులను రూ. 380.11 కోట్ల నిధులతో సుందరీకరణ జరపడానికి నిధులు మంజూరు అయ్యాయి. ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా రూ. 162.43 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ. 183.12 కోట్లు, సంబంధిత మున్సిపాలిటీ వాటా రూ. 34.56 కోట్లుగా నిర్ణయించారు. కాగా మొదటి ప్యాకేజీ కింద ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో గల 45 మున్సిపాలిటీల్లో 50 చెరువులను రూ. 132.45 కోట్లతో, రెండో ప్యాకేజీలో నల్గొండ మున్సిపల్ డివిజన్‌లోని 17 మున్సిపా లిటీల్లో 20 చెరువులను రూ. 54.73 కోట్లతో, మూడో ప్యాకేజీలో మహబూబ్‌నగర్, నిజామాబాద్, సంగారెడ్డి మున్సిపల్ డివిజన్‌లోని 68 మున్సిపా లిటీల్లో 72 చెరువులను రూ. 192.93 కోట్లతో సుందరీకరణ చేయడానికి నిధులు మంజూరు అయ్యాయి.

● టెండర్ల దశలో పనులు...

చెరువుల సుందరీకరణ పనులు టెండర్ల దశలో ఉన్నాయి. మొదటిసారి నిర్వహించిన టెండర్లకు కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాకపోవడంతో రెండో సారి టెండర్లను ప్రభుత్వం పిలిచింది. మొదటిసారి టెండర్లను 2025 జనవరి 29వ తేదీన పిలవగా 2025 ఫిబ్రవరి 13వ తేదీ వరకు గడువు విధించారు. గడువు ముగిసినప్పటికీ టెండర్లకు కాంట్రాక్టర్లు ఆసక్తి చూపలేదు. దీంతో 2025 మార్చి 26వ తేదీన రెండోసారి టెండర్లను పిలిచారు. ఏప్రిల్ 16వ తేదీ నాటికి తుది గడువు విధించింది. అయితే ఇంకా సంబంధిత టెండర్లను తెరవలేదు. టెండర్లను పూర్తి చేసే పనులను అధికారులు నిర్వహిస్తున్నారు. రానున్న రెండు, మూడు రోజుల్లో టెండర్లను తెరిచి మిగిలిన కసరత్తులు నిర్వహించడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారు.

చెరువుల పునర్జీవానికి నిధులు మంజూరు

-సంపత్‌రావు, ఈఈ,
ప్రజారోగ్య శాఖ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా

చెరువుల పునర్జీవం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేశాయి. సంబంధిత నిధులతో పనులు పూర్తి చేయడానికి టెండర్లను ఆహ్వానించగా కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. ఇటీవల రెండోసారి టెండర్లను పిలిచారు. టెండర్లు దాఖలు చేయడానికి గడువు ముగిసింది. టెండర్ల ప్రక్రియను పూర్తి చేసే పనులను నిర్వహిస్తున్నాము. ఈ నిధులతో పనులు పూర్తయితే పట్టణ చెరువులు కొత్త అందాలతో మెరుస్తాయి.

విద్యుత్ మీటర్ పొందండిలా..



గణేశ్‌నగర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): కొత్తగా ఇల్లు నిర్మించుకునే వారు విద్యుత్తు మీటరు పొందడం, పేరు మార్పిడి గురించి అవగాహన లేక ఇబ్బంది పడుతుంటారు. కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటారు. మీటరు కావాల్సిన వారు నేరుగా మీ-సేవ కేంద్రానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలి. విద్యుత్ శాఖ సూచించిన రుసుము చెల్లించి మీటరు తీసుకోవచ్చు.

● దరఖాస్తుతోపాటు జత చేయాల్సిన పత్రాలు:

- ఇంటి యజమాని ఆధార్ కార్డు జిరాక్స్, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు
- స్థలానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ దస్తావేజు పత్రాల జిరాక్స్, మున్సిపాల్టీ, గ్రామ పంచాయతీ నుంచి తీసుకున్న అనుమతి పత్రాలు
- కిలోవాట్‌కు కేటగిరీ-1 అయితే పట్టణం, నగర వాసులు 1,470, గ్రామీణ ప్రాంత వాసులు1,570, కేటగిరీ-2 అయితే పట్టణాలు, నగరంలో 2,495, గామీణ ప్రాంతాల్లో 2,095 రూపాయలు చెల్లించాలి.
- పేరు మార్పిడికి స్థలానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ దస్తావేజు జిరాక్స్ పత్రాలు, ఆధార్ కార్డు జిరాక్స్, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు.
- బాండ్ పేపర్‌కు 100, ఇతర చార్జీలకు 195 రూపాయలు చెల్లించాలి.

ఆటో, ద్విచక్రవాహనం ఢీ

● ఒకరి మృతి, ఇద్దరికి తీవ్రగాయాలు



ఆటోలోనే మృతిచెందిన నాగరాజు

వీణవంక, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చల్లూరు ఐలాబాద్ గ్రామలమధ్య ఆటో, ద్విచక్రవాహనం ఢీకొనగా.. ఆటో డ్రైవర్ మృతిచెందాడు. పోలీసుల వివరాలప్రకారం.. కరీంనగర్ కట్టరాంపూర్ చెందిన కర్నాల నాగరాజు తన ఆటో (ఎపి15టిసి 5802)లో వీణవంక నుంచి కరీంనగర్ వైపునకు వెళ్తున్నాడు. అదేసమయంలో మర్రి రమేష్, మల్లేష్ ద్విచక్రవాహనం(ఎపి29బిఎల్0382)పై వీణవంకకు వస్తున్నారు. బైక్‌పై వేగంగా వస్తున్న రమేష్ ఆటోను ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో ఆటోను నడుపుతున్న నాగరాజు అక్కడికక్కడే మృతిచెందాడు. ద్విచక్ర వాహనంపై కూర్చున్న మల్లేష్‌కు, రమేష్‌కు తీవ్రగాయాలు కాగా వారిని ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని సందర్శించారు. మృతుడి భార్య దేవలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

జ్యోతినగర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): గోదావరిఖని బాపూజీనగర్‌కు చెందిన పేరాల ఈశ్వర్(59) చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతిచెందాడు. ఈనెల 14న రాత్రి రామగుండంలో రైలుదిగి ఆటోలో ఇంటికి వెళ్తున్న సమయంలో కమిషనరేట్ సమీపంలో ఆటోనుంచి కిందపడి తీవ్రంగాగాయపడ్డాడు. డ్రైవర్ ఆటోను నిర్లక్ష్యంగా నడుపుతున్న క్రమంలో డ్రైవర్ పక్కనే కూర్చుని ప్రయాణిస్తున్న ఈశ్వర్ కింద పడ్డాడు. తలకు బలమైన గాయమైన అతన్ని కరీంనగర్‌కు తర లించి చికిత్స చేయించారు. ఆరోగ్యపరిస్థితి విషమించడంతో ఈశ్వర్ ఆదివారం రాత్రి చనిపోయినట్లు ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్ తెలిపారు. మృతుడి కుమారుడు హరీష్ ఫిర్యాదు మేరకు ఆటోడ్రైవర్ ఫజలుద్దీన్‌పై కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చేపల వేటకు వెళ్లి ఒకరి మృతి

ముస్తాబాద్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొండాపూర్ గ్రామంలో చేపల వేటకు వెళ్లి ఒకరు మృతి చెందారు. కొండాపూర్ గ్రామానికి చెందిన మహ్మద్ రషీద్ (46) తన స్నేహితుడు ఎండీ బాబాతో కలిసి ఆదివారం రాత్రి పదకొండు గంటలకు గ్రామంలోని పెద్ద చెరువులో చేపల వేటకు వెళ్లాడు. చెరువులో బురద గుంటలో చిక్కుకొని నీటిలో మునిగి రషీద్ మృతిచెందినట్లు ఎస్సై గణేశ్ తెలిపారు. రషీద్ భార్య షహనాజ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అప్పుల బాధతో పవర్‌లూం కార్మికుడి ఆత్మహత్య



బలరాం (ఫైల్)

సిరిసిల్ల క్రైం, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల పట్టణంలోని బీవై. నగర్‌కు చెందిన బూర బలరాం (55) అనే పవర్‌లూం కార్మికుడు అప్పుల బాధతో సోమవారం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికుల వివరాల ప్రకారం... పట్టణంలోని బీవై. నగర్‌కు చెందిన బూర బలరాం పవర్‌లూం కార్మికుడిగా పనిచేస్తూ కుటుంబాన్నిపోషిస్తున్నాడు. మృతుడికి భార్య, ముగ్గురు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. ముగ్గురు కూతుళ్ల పెళ్లిళ్లకు దాదాపు రూ. 3లక్షల అప్పులు అయ్యాయి. ఈ అప్పులన్నీ పొదుపు సంఘాల్లో తీసుకొని చెల్లించలేని పరిస్థితి నెలకొనడంతో భార్యతో గొడవజరిగింది. సెల్‌ఫోన్ పగులగొట్టడంతో ఆమెఇంటి నుంచి బయటకు వెళ్లిపోయింది. అప్పులు చెల్లించలేని స్థితిలో ఉన్న బలరాం తీవ్రమనస్థాపంతో తన ఇంట్లో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. కొంతసేపటికి భార్య వచ్చి చూడడంతో అప్పటికే భర్త బలరాం మృతిచెందాడు. ఈ విషయాన్ని చుట్టుపక్కల వారికి తెలియజేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు సంఘటనా స్థలానికిటౌన్ ఎస్ఐ శ్రీకాంత్‌వెళ్లి మృతదేహానికి పంచనామా చేసి పోస్టుమార్టంకోసం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కుమారుడు బూర నరేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ సిఐ కె. కృష్ణ తెలిపారు.

ఆన్‌లైన్ సెంటర్‌లే లక్ష్యం

● సైబర్ నేరాలులకు పాల్పడుతున్న ఒకరి అరెస్ట్
● ఎస్పీ మహేశ్ బి గీతే



సైబర్ నేరస్థుడి అరెస్ట్ చూపుతున్న ఎస్పీ మహేశ్ బి గీతే

సిరిసిల్ల క్రైం, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్ సెంటర్‌లే లక్ష్యంగా సైబర్ నేరాలకు పాల్పడుతున్న ప్రధాన నిందితుడైన మహారాష్ట్రలోని భీవండికి చెందిన దాసరి మురళి(45) అనే వ్యక్తిని అరెస్ట్ చేశామని ఎస్పీ మహేశ్ బిగీతే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిందితుడి అరెస్ట్ సందర్భంగా ఆయన వివరాలు వెల్లడించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మురళికి సహకరించిన నలుగురు నిందితులను గతంలోనే అరెస్ట్ చేశామన్నారు. దాసరి మురళిపై దేశవ్యాప్తంగా ఎన్‌సీఆర్‌పిలో నమోదైన 38పిటిషన్‌లలో రూ. 45లక్షల మోసాలకు పాల్పడ్డాడన్నారు. భీవండికి చెందిన దాసరి మురళి ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ నడుపుతూ జీవనం సాగిస్తుండగా విలాసవంతమైన జీవితాలకు అలవాటుపడి ఎలాగైనా సులభమార్గంలో డబ్బులు సంపాదించాలని సైబర్‌నేరాలవైపు దృష్టి పెట్టాడన్నారు. తన స్నేహితులైన విలేష్ పటేల్, చిరగ్ రమేశ్, జితేంద్ర సోమాభాయ్, నిలేష్ జైసింగ్ తోకలిసి ఒక మూఠాగా ఏర్పడి దాసరి మురళి ఆన్‌లైన్ సెంటర్‌లను లక్ష్యంగా చేసుకొని నమ్మించి డబ్బులు కొట్టేయడం మొదలు పెట్టాడన్నారు. ఇదే విధంగా జిల్లాలోని వేములవాడ అర్బన్ మండలంలోని అగ్ర హారంలో గల ఒక ఆన్‌లైన్‌సెంటర్, సిరిసిల్లలోని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లను లక్ష్యంగా చేసుకొని మురళి మోసం చేశాడన్నారు. ఈ మేరకు బాధితులు వేములవాడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టామన్నారు. ఈ దర్యాప్తులో భాగంగా సాంకేతికత ఆధారంగా ముందుగా నలుగురు వ్యక్తులను గతంలోనే అరెస్ట్‌చేసి రిమాండ్‌కు పంపగా పరారీలో ఉన్న దాసరి మురళిని కోరుట్ల వద్ద అరెస్ట్ చేశామ న్నారు. సైబర్ నేరస్థుడిని అరెస్ట్ చేయడంలో కీలకంగా వ్యవహరించిన వేములవాడ టౌన్‌సీఐ వీరప్రసాద్, ఎస్ఐ రమేశ్, ఆర్ఎస్ఐ జూనైద్, కానిస్టేబుళ్లు ఇమ్రాన్, షమీలను ఎస్పీ అభినందించారు.

వడదెబ్బతో మహిళ మృతి



ఐలమ్మ (ఫైల్)

శంకరపట్నం, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన ఉడిగే ఐలమ్మ (55) అనే మహిళ వడదెబ్బతో మృతి చెందింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం వ్యవసాయ పనులకు వెళ్లింది. ఎండ తీవ్రతకు వడ దెబ్బ తాకడంతో అస్వస్థతకు గురైంది. కుటుంబ సభ్యులు స్థానికంగా వైద్యం చేయించారు. సోమవారం తెల్లవారు జామున పరిస్థితి విషమించి మృతి చెందింది.

స్వీట్ హౌస్, బేకరీల్లో తనిఖీలు

పెద్దపల్లిటౌన్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పలు స్వీట్‌హౌజ్‌లు, బేకరీల్లో సోమవారం మున్సిపల్ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా నిబంధనలు పాటించని యజమానులకు 9వేల రూపాయల జరిమానా విధించారు. హోటళ్లు, స్వీట్‌హౌజ్‌లు, బేకరీలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, చాట్ బండార్ తదితర షాపుల్లో నిరంతర సోదాలు చేపడుతామని వారుపేర్కొన్నారు. రమాకాంత్, అనిల్, శ్రీనివాస్, ప్రదీప్‌లున్నారు.

గంజాయి సేవిస్తున్న యువకుల అరెస్టు



వివరాలను వెల్లడిస్తున్న ఎస్ఐ శ్రీధర్

జైపూర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): గంజాయి సేవిస్తున్న ఇద్దరు యువకులను అరెస్టు చేసినట్లు జైపూర్ ఎస్ఐ శ్రీధర్ పేర్కొన్నారు. సోమవారం పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణానికి చెందిన రాటే నగేష్, చౌతకారి శ్రీకాంత్ కాగజ్‌నగర్‌కు ద్విచక్రవాహనంపై వెళ్లిఅక్కడ గుర్తుతెలియని వ్యక్తులనుంచి 500గ్రాముల గంజాయి కొనుక్కున్నారు. కొంత వారు సేవించి, మిగిలిన గంజాయిని చిన్నచిన్న ప్యాకెట్‌లుగా చేసి ఒక ప్యాకెట్‌ను రూ.500 విక్రయిస్తున్నారని తెలిపారు. కొంత గంజాయిని విక్రయించి మిగిలిన గంజాయిని రాటేనగేష్‌వద్ద ఉంచినట్లు తెలిపారు. సోమవారం నగేష్, శ్రీకాంత్ గంజాయిని విక్ర యించడానికి రాగా ఇందారం గ్రామంలో ప్లాంటేషన్‌వద్ద ఉండగా పట్టుకున్నామన్నారు. వారివద్దనుంచి 102గ్రాముల గంజాయి, రెండు సెల్ ఫోన్‌లు, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ఒకరి రిమాండ్

ఇల్లంతకుంట, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పొత్తూరు గ్రామానికి చెందిన ఆకుల తిరుపతిని సోమవారం అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం.. పొత్తూరు మానేరువాగులో గతనెల 31న ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ట్రాక్టర్‌లో ఇసుక నింపుతుండగా రెవెన్యూ అధికారులు దాడిచేశారు. తిరుపతి ట్రాక్టర్ ట్రాలీని అక్కడే వదిలిపెట్టి ఇంజన్ తీసుకొని వెళ్లిపోయాడు. దీనిపై డిప్యూటీ తహసీల్దార్ సురభి సత్యనారాయణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గ్రామసమీపంలో సోమవారం తిరుపతిని పట్టుకొని అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.

తప్పిపోయిన బాలుడి అప్పగింత



తప్పిపోయిన బాలుడిని కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న సీఐ సృజన్‌రెడ్డి

కరీంనగర్‌క్రైం, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌లోని జ్యోతినగర్‌కు చెందిన వీర్ల యాజుష్ దత్త(4) అనే బాలుడిని పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. యాజుష్ దత్త సోమవారం ఆడుకుంటూ ఇంటి నుంచి బయటకు వచ్చాడు. దారి తెలియక మానస మటన్ షాపు వద్దకు చేరుకున్నాడు. గమనించిన స్థానికులు డయల్ 100కు కాల్‌చేశారు. అక్కడే విధుల్లో ఉన్న బ్లూకోల్ట్స్ హోంగార్డు నర్సయ్య బాలుడిని పోలీస్‌స్టేషన్‌కు తరలించాడు. అనంతరం బాలుడితో మాట్లాడి చిరునామా గుర్తించిన పోలీసులు క్షేమంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా హోంగార్డు నర్సయ్యను టూటౌన్ సీఐ సృజన్‌రెడ్డి అభినందించారు.

బతుకుదెరువు కోసం వెళ్లి.. అనంత లోకాలకు

● సౌదీ రోడ్డు ప్రమాదంలో కొత్తపేట వాసి మృతి



రాజేందర్ (ఫైల్)

ఎండపల్లి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): బతుకుదెరువు కోసం సౌదీకి వెళ్లి రోడ్డు ప్రమాదంలో ఎండపల్లి మండలం కొత్తపేటకు చెందిన బూట్ల రాజేందర్(40) మృతిచెందాడు. మృతుడి భార్య తెలిపిన వివరాల ప్రకారం రాజేందర్ మూడు సంవత్సరాల క్రితం సౌదీ వెళ్లాడు. సౌదీలో ఓ హోటల్‌లో పనిచేస్తున్న రాజేందర్ శుక్రవారం పార్సిల్ ఇవ్వడానికి సైకిల్‌పై వెళ్లగా రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. అక్కడి హోటల్ యజమాని సౌదీలో పనిచేసే రాజేందర్ స్నేహితుడికి శనివారం సమాచారం అందించాడు. అతడు మృతుడి భార్య రజితకి సమాచారం ఇవ్వడంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. భర్త మృతదేహాన్ని స్వగ్రామానికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని మృతుడి భార్య రజిత ప్రభుత్వానికి విన్నవించారు.

ఆటో డ్రైవర్‌కు రెండేళ్ల జైలు శిక్ష

సిరిసిల్ల క్రైం, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): డ్రైవింగ్‌లైసెన్స్ లేకుండా నిర్లక్ష్యంగా వాహనం నడిపి ఒకరి ప్రమాదానికి కారకుడైన సిరిసిల్ల పట్టణంలోని రాజీవ్‌నగర్‌కు చెందిన గోవిందుల నరేశ్ అనే ఆటో డ్రైవర్‌కు రెండేళ్ల జైలు శిక్షతోపాటు రూ. 6వేల జరిమానా విధిస్తూ సోమవారం సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీన్ తీర్పు వెల్లడించారు. సిరిసిల్ల టౌన్ సిఐ కె. కృష్ణ వివరాల ప్రకారం.. సిరిసిల్ల పట్టణంలోని వెంకంపేటకు చెందిన ఒగ్గు భూమేశ్ నవంబర్ 23, 2018న రాత్రి 8.15గంటలకు మరమగ్గాల పని ముగించుకొని ద్విచక్ర వాహనంపై రాజీవ్‌నగర్ నుంచి ఇంటికి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ఆటో డ్రైవర్ అతివేగంగా నడుపుతూ ద్విచక్రవాహనానికి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో భూమేశ్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటనపై బాధితుడి భార్య వరలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి కోర్టులో చార్జీ షీట్ దాఖలుచేశారు. ఈ కేసులో కోర్టు మానిటరింగ్ ఎస్ఐ రవీందర్‌నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ వేముల నరేశ్ తొమ్మిదిమంది సాక్షులను ప్రవేశపెట్టగా పిపి సందీప్ వాదించగా కేసు పూర్వపరాలను పరిశీలించి నిందితుడిపై నేరం రుజువు కావడంతో ప్రథమశ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ ఆటోడ్రైవర్ నరేశ్‌కు రెండు సంవత్సరాలు జైలుశిక్ష, రూ.6వేల జరిమానా, బాధితుడికి రూ. 50వేల పరిహారం ఇవ్వాలని తీర్పు ఇచ్చారు.

దాడికి పాల్పడిన ముగ్గురిపై కేసు

ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): పాత కక్షలను దృష్టిలో పెట్టుకొని దాడి చేసిన సంఘటనలో ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు మోతె సతీష్, మోతె ఎల్లవ్వ, మోతె బాలమణిలపై కేసు నమోదుచేశామని ఎస్సై రమాకాంత్ సోమవారం పేర్కొన్నారు. గ్రామంలోని మోతె కిరణ్, అతని తల్లిదండ్రులు ఎల్లవ్వ, ఎల్లయ్యలు కలిసి జీవిస్తున్నారని తెలిపారు. గతంలో జరిగిన గొడవలను దృష్టిలో పెట్టుకొని ఈనెల 20న సతీష్, ఎల్లవ్వ, బాలమణి కలిసి కిరణ్ కుటుంబ సభ్యులపై దాడికి దిగారని చెప్పారు. కిరణ్‌తో పాటు అతని తల్లిదండ్రులు తీవ్ర గాయాలపాలయ్యారని పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్సై రమాకాంత్ వివరించారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): ఓ మహిళతో ఏర్పడిన పరిచయంతో అవసరానికి డబ్బులు ఇచ్చి తిరిగి ఇవ్వాలని అడిగితే వేధింపుల కేసునమోదు చేయించి జైలు పాలు చేయడం.. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో తనను పట్టుకునేందుకు పోలీసులు వెంబడిస్తున్నారనే భయంతో గడ్డి నరేందర్ అనే యువకుడు సోమవారం రాత్రి ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. బాధిత కుటుంబసభ్యులు, ప్రత్యక్షసాక్షుల కథనం మేరకు.. మండల కేంద్రంలోని ఓ మహిళకు గతంలోనే వివాహమైంది. మొదటి భర్త నుంచి దూరంగా ఉంటున్న ఆమెకు ఎల్లారెడ్డిపేటలోని ఓ యువకుడితో పరిచయం ఏర్పడి స్థానికంగా ఓ గదిని అద్దెకు తీసుకుని ఇద్దరు కలిసి ఉంటున్నారు. ఈ క్రమంలో ఆ మహిళకు గల్ఫ్‌లో ఉంటున్న రాచర్లబొప్పాపూర్‌లోని గడ్డి నరేందర్‌తో ఇన్‌స్టాగ్రాంలో పరిచయం ఏర్పడింది. నరేందర్ గల్ఫ్‌లో ఉన్న సమయంలో మహిళకు డబ్బులు పంపించాడు. స్వగ్రామానికి వచ్చిన ఆయన మహిళను డబ్బులు ఇవ్వాలని అడగడంతో ఆమెతో సహజీవనం సాగిస్తున్న యువకుడు తనతో ఉన్న మహిళను నరేందర్ వేధింపులకు గురి చేస్తున్నాడని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.


కేసు నమోదు చేసిన పోలీసులు నరేందర్‌ను రిమాండ్‌కు తరలించారు. 45రోజుల పాటు జైలు జీవితం గడిపిన ఆయన ఇటీవల విడుదలయ్యాడు. నరేందర్ తండ్రి గడ్డినర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. తాను ఇచ్చిన డబ్బులు ఇవ్వాలని మహిళను కోరడంతో ఆమెతో కలిసి ఉంటున్న యువకుడు తిరిగి నరేందర్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మహిళను వేధింపులకు గురిచేస్తున్నాడని ఫిర్యాదు అందడంతో ఆందోళనకు గురైన యువకుడు ఎల్లారెడ్డిపేటలో అద్దెకుఉంటున్న మహిళఇంటి సమీ పానికి బైక్‌పై చేరుకుని పెట్రోలు పోసుకుని ఆత్మహత్యకు యత్నించాడు. చుట్టు పక్కల వారు గమనించి మంటలను ఆర్పి ఓ ప్రైవేటు అంబులెన్స్‌లో సిరిసిల్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా మారడంతో హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. మహిళతో పాటు పోలీసులవల్లే తమకొడుకు ఆత్మహత్యాయత్నం చేశాడని కుటుంబసభ్యులు ఆరోపించారు.

ఈ విషయంపై స్థానిక ఎస్ఐ రమాకాంత్‌ను వివరణకోరగా యువకుడు నరేందర్ మహిళ ఇంటి ఎదుట ఇబ్బందికరంగా వ్యవహరించడం తమకుఅందిన ఫిర్యాదు మేరకు ఇద్దరు పోలీసులు అక్కడకు చేరుకున్నారని తెలిపారు. అప్పటికే యువకుడు అక్కడ నుంచి పారిపోయాడని చెప్పారు. పోలీసులు వెంబడించడం వల్ల భయంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారనే ఆరోపణల్లో వాస్తవం లేదని ఎస్ఐ రమాకాంత్ వివరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



● రైతులకు సలహాలు, సూచనలు అందిస్తున్న ఏఐ టూల్స్

చొప్పదండి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): చొప్పదండి మండలం పెద్దకుర్మపల్లికి చెందిన యువరైతు తిరుపతి వరి సాగు చేశాడు. గత కొద్ది రోజుల క్రిందట వరిలో మెడ విరుపు లక్షణాలు కనిపించడంతో వెంటనే చాట్‌జీపీటీలో వరి పొలం ఫోటోను అప్‌లోడ్ చేశాడు. సమస్యకు పరిష్కారం కావాలని అడిగాడు. అంతే క్షణాల్లో చాట్‌జీపీటీలో మెడ విరుపు నివారణకు క్రిమిసంహారక మందులు, వరిలో పాటించాల్సిన సస్యరక్షణ చర్యలు, సేంద్రీయ ఎరువులను సూచించింది. వెంటనే తిరుపతి ఎరువుల దుకాణానికి వెళ్లి క్రిమిసంహారక మందులను కొనగోలు చేసి పొలానికి పిచికారి చేశాడు. అతి తక్కువ ఖర్చుతో సమస్య పరిష్కారం అయ్యింది. అందరు రైతుల మాదిరిగా ఎరువుల దుకాణానికి వెళితే మూడు రకాల పురుగుల మందులు ఇస్తారని, ఖర్చు భారం పెరిగిపోతుందని, చాట్‌జీపీటీతో తక్కువ ఖర్చులో పొలానికి మందులు దొరికాయని చెబుతున్నాడు యువ రైతు తిరుపతి. వ్యవసాయంలో ఏఐ పరిజ్ఞానం రోజురోజుకు విస్తృతమవుతోంది.



● క్షణాల్లో సమాచారం

నేటి డిజిటల్ యుగంలో ఏఐ(కృత్రిమ మేధస్సు) అన్ని రంగాల్లో తన ప్రభావాన్ని చూపిస్తుంది. వ్యవసాయంలో చాట్‌జీపీటీ, గూగుల్ జెమిని లాంటి ఏఐ ఆధారిత టూల్స్ రైతులకు క్షణాల్లో సమాచారాన్ని అందిస్తున్నాయి. రైతుల కార్యకలాపాల్లో మార్గదర్శకులుగా నిలుస్తున్నాయి. . రైతులకు పంటల ఎంపికలో సహాయం చేస్తూ భూమి తత్వం, నీటి లభ్యత, వాతావరణ పరిస్థితుల ఆధారంగా వేసుకునే పంటల సమాచారాన్ని అందిస్తున్నాయి. కాలానికి అనుగుణంగా సలహాలు ఇస్తున్నాయి యాప్‌లు.

● తెగుళ్లు, చీడపీడల గుర్తింపు...

రైతులు తమ పొలంలో పంటలకు వచ్చే తెగుళ్లను, చీడపీడలను గుర్తించవచ్చు. పంటల ఫోటోలను చాట్‌జీపీటీ, జెమిని యాప్‌లో అప్‌లోడ్ చేసిన వెంటనే వ్యాధులు, తెగుళ్ల నివారణకు క్రిమిసంహారక మందులు, నివారణకు చర్యలను సూచిస్తుంది. సేంద్రీయ ఎరువులను కూడా సూచిస్తుంది. వాటిని వాడే విధానాన్ని తెలియ జేస్తుంది. తెలుగు భాషలో స్పష్టంగా వివరాలను అందజేస్తాయి. చాట్ జీపీటీ, గూగుల్ జెమిని లాంటి ఏఐ టూల్స్ రైతులను డిజిటల్ ప్రపంచంలోకి చేర్చడమే కాకుండా సాంకేతికతను, ఆధునిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరవేస్తున్నాయి.

దెబ్బతింటున్న పర్యావరణ సమతుల్యత

● భూమిపై ఆధిపత్యం కోసం మనిషి విచక్షణరహిత పనులు
● జిల్లాలో అంతరించిపోతున్న అడవులు, గుట్టలు....
● నేడు ధరిత్రి దినోత్సవం



కరీంనగర్ అర్బన్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): సమస్త జీవకోటి భారాన్ని మోసేది భూమి. అభివృద్ధి మాటున భూమికి అనేక రకాల విఘాతం కలిగిస్తున్నాం. పరిశ్రమల ద్వారా ఉత్పన్నం అవుతున్న కాలుష్యం, చెట్ల నరికివేత, సహజ నిక్షేపాల వెలికితీత వంటివి భూమిని మరింత కుంగదీస్తున్నాయి. భూమికి కవచంలా ఉన్న ఓజోన్ పొరకు గ్రీన్‌హౌస్ వాయువులు తూట్లు పొడుస్తున్నాయి. పరిశ్రమలు విడుదల చేసే వాయువుల ప్రభావంతో వాతావరణంలో అసమానతలు ఏర్పడుతున్నాయి. మితిమీరిన టెక్నాలజీ వినియోగం ప్రకృతికి చేటుగా మారుతుంది. మనుషులు విచక్షణా రహితంగా చేస్తున్న పనుల వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటున్నది. దీని ఫలితంగా కొన్ని సందర్భాల్లో ప్రకృతి విలయ తాండవం చేస్తూ సునామీలు, అకాలవర్షాలు, పెనుతుఫాన్‌లు, భూకం పాలు చోటుచేసుకుంటున్నాయి. పర్యావరణాన్ని మనం కాపాడితే అది తిరిగి మనల్ని పరిరక్షిస్తుంది. ప్రకృతికి హాని కలిగించే అనేక కార్యాకలాపాలను వెంటనే నిషేధించాల్సిన అవసరం ఉంది. ఈ హానికారక చర్యలు ఇలాగే కొనసాగితే... భవిష్యత్తు తరాల జీవనం అస్తవ్యస్తం అవుతుంది. భూమి మీద మనిషి మనుగడ ప్రశార్థకంగా మారే అవకాశం ఉంటుంది. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనపై ఉంది. ఈ విషయాన్ని మనందరికీ గుర్తు చెయ్యడానికి ప్రతి ఏడాది ఏప్రిల్ 22న వరల్డ్ ఎర్త్ డే (ధరిత్రి దినోత్సవం) నిర్వహిస్తారు. ఈ రోజునే మదర్ ఎర్త్ డేగా పరిగణిస్తున్నారు.

● జిల్లాలో అంతరిస్తున్న అటవీప్రాంతం

కరీంనగర్ జిల్లాలో 429.772 హెక్టార్ల పరిధిలో ఫారెస్టు విస్తరించి ఉన్నది. కరీంనగర్ ఫారెస్టు డివిజన్‌లో 256.525 హెక్టార్ల అటవీ ప్రాంతం ఉండగా ఇందులో గంగాధర మండలం వెంకటాయపల్లి, కరీంనగర్ రూరల్ మండలం ఇరుకుల్ల వాగు ప్రాంతంలో అటవీప్రాంతం విస్తరించి ఉంది. హుజూరాబాద్ ఫారెస్ట్ డివిజన్‌లో 173.247 హెక్టార్లు ఫారెస్టు ఉండగా రాయికల్ ప్రాంతంలనే అటవీ ప్రాంతం ఉంది. జిల్లా భూమి విస్తీర్ణంలో అటవీ ప్రాంతం 33 శాతం ఉండాలి. జిల్లాలో 10 శాతంలోపే అటవీ ప్రాంతం ఉంది. రోడ్ల పక్కన, ఇళ్లల్లో, సీటీసీ మియావాకి, ఇతర ప్రాంతాల్లో ఉన్న చెట్లతో కలిపి జిల్లాలో గ్రీన్‌కవర్ 15 శాతం వరకు ఉంది. అటవీ ప్రాంత విస్తీర్ణం తగ్గిపోవటంతోపాటు వన్యప్రాణులకు సహజసిద్ధంగా లభించే ఆహారం దొరకకుండా పోతున్నది. ఇంకో వైపున సహజసిద్ధంగా ఏర్పడిన గుట్టలను తొలచి గ్రానైట్‌ను విదేశాలకు తరలిస్తూ బొందలగడ్డలుగా మారుస్తున్నారు.

● ధరిత్రి దినోత్సవ నేపథ్యం

పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజల్లో అవగాహన కలిగించడమే ధరిత్రి దినోత్సవం ముఖ్యోద్దేశం. మొదట ఐక్యరాజ్యసమితి 1969 మార్చిలో జాన్‌మైకెల్‌తో ఎర్త్ డేను ప్రారంభించింది. ఆ తర్వాత అమెరికా రాజకీయవేత్త గేలార్డ్ నెల్సన్ ప్రారంభించాడు. అమెరికా సెనేటర్ గేలార్డ్ నెల్సన్‌కి వచ్చిన ఆలోచనకు ప్రతిరూపమే ఈ ధరిత్రి దినోత్సవం. అందరికీ ధరిత్రి సంరక్షణపై అవగాహన కల్పించాలని నెల్సన్ నిర్ణయించుకున్నారు. వాతావరణంలో జరిగే మార్పులనూ వివరిస్తూ ఎంత జాగ్రత్తగా ఉండాలో, మన వంతుగా ఏమి చెయ్యాలో అందరికీ తెలియ చెప్పడానికి ఒక రోజంటూ ఉంటే బాగుంటుందని అనుకున్నారు. వెంటనే తన ఆలోచనకు రూపకల్పన చేస్తూ, ఒక వార్తాపత్రిక ద్వారా ప్రజలకూ ధరిత్రి దినోత్సవం గురించి వివరించారు. 1970 ఏప్రిల్ 22న మొదటి ధరిత్రి దినోత్సవం నిర్వహించారు. ఆరోజు అమెరికాలోని ప్రజలంతా ధరిత్రిని రక్షించుకునేందుకు తమవంతు కృషి చేస్తామని ప్రమాణాలు చేశారు. ఇలా అమెరికాలో ప్రారంభమైన ధరిత్రి దినోత్సవం అనంతరం ప్రపంచవ్యాప్తమైంది. ప్రజల్లో మరింత అవగాహన కలిగించేందుకు ఎర్త్ డే నెట్‌వర్క్ ఏర్పడింది. ప్రపంచ ధరిత్రి దినోత్సవం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 22న జరుపుకుంటారు. పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజల్లో అవగాహన కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశం. 1970 ఏప్రిల్ 22న మొదటి ధరిత్రి దినోత్సవం నిర్వహించారు.



హరహర మహాదేవ

● భక్తజన సంద్రంగా మారిన వేములవాడ
● భక్తులతో కిక్కిరిసిపోయిన క్యూలు


భక్తులతో కిక్కిరిసిపోయిన రాజన్న ఆలయ ప్రాంగణం


రాజన్నకు కోడెమొక్కు చెల్లించుకుంటున్న భక్తులు


వేములవాడ కల్చరల్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి):హరహరమహాదేవా.. శంభో శంకరా.. అంటూ భక్తులు వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. రాజన్నకు అత్యంత పవిత్రమైన సోమవారం రోజున రాజన్నను దర్శించుకునేందుకు భక్తులు క్యూలైన్‌లో కిక్కిరిసిపోయారు. రాష్ట్ర నలుమూలల నుంచి వేములవాడకు తరలి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కోడెమొక్కు క్యూలో భక్తులు గంటలతరబడి నిరీక్షించారు. రాజన్నకు ఇష్టమైన కోడెమొక్కు తీర్చుకున్నారు. భక్తులతో ఆలయప్రాంగణం కిక్కిరిసి పోయింది. ఈవోవినోద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏఈవోలు, సూపరిండెంట్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పరీక్షల నిర్వహణకు సహకరించం


అధికారికి వినతిపత్రం అందజేస్తున్న సుప్మా ఉమ్మడి జిల్లా నాయకులు

గణేశ్‌నగర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో త్వరలో నిర్వహించనున్న సెమిస్టర్ పరీక్షలకు సహకరించబోమని ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్య సంఘం తేల్చి చెప్పింది. సంఘం ఆధ్వర్యంలో సోమవారం యూనివర్సిటీ ఉన్నతాధికారులు, పరీక్షల నియంత్రణ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుప్మా రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ మూడేళ్లుగా ప్రభుత్వం విడుదల చేయాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై స్పష్టత ఇస్తే తప్ప పరీక్షలు నిర్వహించబోమన్నారు. బకాయిలు విడుదలలో జాప్యంతో కళాశాలల నిర్వహణ భారంగా మారిందని, అధ్యాపకుల వేతనాలు చెల్లించలేకపోతున్నామని ఆవేదన వ్యాక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయించే విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు పరీక్షల బహిష్కరణ నిర్ణయాన్ని తీసుకున్నట్లు చెప్పారు. జిల్లా కార్యదర్శి శ్రీపాద నరేష్, రవీందర్ రెడ్డి, అపూర్వ వేణు, ఇంద్రసేనారెడ్డి రవీందర్ శశాంక్, శ్రీనివాస్, రాజేందర్, కొలనూరు శేఖర్ రెడ్డి, గుగ్గిల జగన్ గౌడ్, ఎన్టీఆర్, భూమేష్, వేణు కుమార్ పాల్గొన్నారు.

సైనిక్ స్కూల్‌లో బాక్స్ టెలిఫోన్


ఫోన్‌లో మాట్లాడుతున్న విద్యార్థి

చొప్పదండి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రుక్మాపూర్ సైనిక్‌స్కూల్‌లో బాక్స్ టెలిఫోన్‌ను ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రాజెక్టు మిత్ర పేరుతో రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులు తమ తల్లిదండ్రులతో మాట్లాడేందుకు బాక్స్‌టెలిఫోన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించగా సోమవారం ప్రారంభించారు. ఈఫోన్లు ఏఐ ఆధారంగా పనిచేస్తాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కల్నల్ కేసీ రావు, ప్రిన్సిపాల్ జి కాళహస్తి, శ్రీనివాస్, ప్రమోద్ రాజు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి నిధులు తీసుకొస్తా

● బ్లాక్ మెయిలింగ్ యూట్యూబర్లతో జర్నలిజానికి చెడ్డ పేరు
● కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



వేములవాడ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న కేంద్రమంత్రి బండి సంజయ్

వేములవాడ, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, ఇందుకోసం ఈ ఏడాది కేంద్రం నుంచి నిధులు తీసుకువస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. వేములవాడ పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌ను సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టులు తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్నారని, హెల్త్ కార్డులు పనిచేయడం లేదని, డబుల్ బెడ్రూం ఇల్లు కలగానే మారాయన్నారు. ఈ సారి రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే జర్నలిస్టులందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని, హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. కొంతమంది జర్నలిజం అనుభవం లేకున్నా యూట్యూబ్ ఛానళ్ల ముసుగులో ఇష్టానుసారం వ్యక్తిగత దూషణలు చేస్తూ కుటుంబాలపై బురద చల్లుతూ బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడుతున్నారని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బ్లాక్‌మెయిలింగ్ యూట్యూబర్లతో జర్నలిజానికి చెడ్డపేరు వస్తోందన్నారు. జర్నలిస్టు సంఘాలు, ప్రెస్‌క్లబ్ నిర్వాహకులు ఈవిషయంలో కఠినంగా ఉండాలని కోరారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ సమాజ హితం కోసం పనిచేసే యూట్యూబ్ ఛానళ్లను ఖచ్చితంగా ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈవిషయంపై త్వరలోనే ముఖ్యమంత్రికి లేఖ రాస్తానని చెప్పారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో త్వరలోనే సైనిక్ స్కూల్ ఏర్పాటు అయ్యేందుకు కృషి చేస్తానని అన్నారు. వేములవాడ ప్రెస్‌క్లబ్ భవనానికి గతంలో పది లక్షల రూపాయలు కేటాయించానని, త్వరలో మరిన్ని నిధులు కేటాయిస్తానని బండి సంజయ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ, జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, దళిత మోర్చా రాష్ట్ర నాయకులు కుమ్మరి శంకర్, బిజేయూ జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరిహారం రాలేదని పనులు అడ్డుకున్న రైతు

● రైతుపై దాడి చేసిన సైట్ ఇంజనీర్


దాడిలో చినిగిపోయిన చొక్కాతో మచ్చయ్య

శంకరపట్నం, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): శంకరపట్నం మండలం కొత్తగట్టు శివారులో జాతీయ రహదారి విస్తరణ పనులను ఓ రైతు అడ్డుకోవడంతో సైట్ ఇంజనీర్ రైతుపై దాడిచేశాడు. ఈ సంఘటన సోమవారం చోటు చేసుకుంది. బాధితుడు కాసు మచ్చయ్య తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తగట్టు శివారులో కాసు కొంరయ్య, కాసు మచ్చయ్య అన్నదమ్ములకు వ్యవసాయ బావి ఉంది. వ్యవసాయ బావి జాతీయ రహదారి విస్తరణ పనుల్లో పోయింది. బావికి పరిహారం అందకపోవడంతో రైతు మచ్చయ్య రహదారి విస్తరణ పనులను అడ్డుకున్నాడు. అక్కడికి చేరుకున్న సైట్ ఇంజనీర్‌కు, మచ్చయ్యకు మధ్య వాగ్వాదం జరిగింది. ఇంతలో సైట్ ఇంజనీర్ మచ్చయ్యపై దాడి చేసి నెట్టి వేయడంతో బావి పక్కకు పడిపోయాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు నమోదు చేసుకున్నారు. తనను దూషించి దాడిచేశారని సైట్ ఇంజనీర్‌పై మచ్చయ్య కేశవపట్నం పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

టెక్నాలజీ ఉపయోగించుకుని అభివృద్ధి చెందాలి

● తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ వి బాలకృష్ణారెడ్డి



మాట్లాడుతున్న ప్రొఫెసర్ వి బాలకృష్ణారెడ్డి

గంభీరావుపేట, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా టెక్నాలజీని ఉపయోగించుకుని విద్యార్థులు అభివృద్ధి చెందాలని తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేషనల్ సెమినార్‌లో భాగంగా జనరేటివ్ ఏఐపై జాతీయ సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ వి బాలకృష్ణారెడ్డి మాట్లాడారు. ఎన్‌ఈపీకి అనుగుణంగా ఐసీటీలో ఏ1టెక్నాలజీని ఉపయోగించు కుని మారుమూల గ్రామాలలోని కళాశాలలను పట్టణకళాశాలల దీటుగా అభివృద్ధి చేయవచ్చన్నారు. ఎలమంచి ప్రాజెక్ట్ హ్యాండ్లింగ్ గురించి ఐడియా జనరేషన్ రీసెర్చ్ మెథడాలజీ ఏఐద్వారా భవిష్యత్‌కు తగిన విద్యార్థులను తయారు చేయవచ్చని అన్నారు. దీనిలో భాగంగా విద్యార్థులు పరిశోధన నైతిక విలువలతో పాటు జ్ఞానం పెంపొందించుకోవచ్చని అన్నారు. డాక్టర్ కల్యాణి మాట్లాడుతూ విద్యార్థులు లిటరేచర్ రివ్యూ రీసెర్చ్ మెథడాలజీలో ఎలా చేయాలో వివరించారు. డాక్టర్ స్వాతి లాంగ్వేంజ్ ఏఐ టూల్స్ గురించి వివరించారు. హంట్ మెట్రిక్ సీఈవో అయాబ్ షేక్ పిల్లల అసైన్‌మెంట్, అంటెండెన్స్ ఎక్సర్‌సైజ్, వాల్యూయేషన్ ఏఐ టూల్స్ ఉపయోగించి ఎలా చేయాలో వివరించారు. సెమినార్ అర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ శ్రావణ్‌కుమార్, వివిధ కళాశాలల పరిశోధకులు, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎకరానికి రూ.50వేల పరిహారం అందించాలి

● నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్


మాట్లాడుతున్న నిజామాబాద్ ఎంపీ అర్వింద్

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50వేల పరిహారం అందించాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం మండలం కోజన్ కొత్తూర్ గ్రామంలో ఇటీవల కురిసిన వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ సర్కార్ కంటే అధ్వానంగా రేవంత్ సర్కార్ పాలన చేస్తోందని విమర్శించారు. రైతులను ఆదుకోవడంలో రాష్ట్రప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అర్హులందరికీ రైతు భరోసా, రుణమాఫీ కాక ఇప్పటికే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజనను రాష్ట్ర ప్రభుత్వం సద్వినియోగం చేసుకోకపోవడం దౌర్భాగ్యమన్నారు. విపత్తులు సంభవించినప్పుడు ఫసల్‌బీమా రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని ఎంపీ తెలిపారు. గతంలో కేసీఆర్, ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ప్రభుత్వాలు దోచుకునుడే తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని ఆయన ఆరోపించారు. పాలన చేతకాకనే సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో అప్పులు ఉన్నాయని ఆరోపిస్తున్నాడని అర్వింద్ విమర్శించారు. కోరుట్ల నియోజకవర్గంలో వడగండ్ల వాన తీవ్ర నష్టం మిగిల్చిందన్నారు. 20వేల ఎకరాలు పంటనష్టం జరిగిందన్నారు. 60 శాతం ఇబ్రహీంపట్నం మండలంలో నష్టం వాటిల్లిందని తెలిపారు. పంటనష్టంపై జిల్లాకలెక్టర్‌కు, వ్యవసాయ శాఖ మంత్రికి లేఖలు రాస్తామన్నారు. అధికారులు పంట నష్టం సర్వే నిర్వహించి నివేదికలను ఉన్నతాధికారులకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, బీజేపీ రాష్ట్రనాయకులు డా.రఘు, బీజేపీ మండల అధ్యక్షుడు బాయి లింగారెడ్డి, నాయకులు చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, బొడ్డ రమేష్, సుంచు రణదీర్, బత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కార్మికులకు పనిగంటల పెంపు

● లేబర్‌కోడ్‌లతో కార్మికులను బానిసలుగా మార్చేందుకు కుట్ర
● మే డేను విజయవంతం చేయాలి
● సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు స్కైలాబ్‌బాబు


సిరిసిల్లలో మేడే కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): దేశంలో బీజేపీపాలిత రాష్ట్రాల్లో కార్మికులకు పని గంటల పెంపు, లేబర్‌కోడ్‌లతో కార్మికులను బానిసలు మార్చేందుకు కుట్రలు పన్నుతుందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు స్కైలాబ్ బాబు అన్నారు. సిరిసిల్ల పట్టణం బీవైనగర్‌లోని అమృత్‌లాల్‌శుక్లా కార్మిక భవనంలో సోమవారం మేడే సందర్భంగా సీపీఎం అధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను సీపీఎం నాయకులతోకలిసి రాష్ట్రకమిటీసభ్యుడు స్కైలాబ్‌బాబు ఆవిష్కరించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ కార్మిక చట్టాలను రద్దు చేస్తు నాలుగులేబర్‌కోడ్‌లను తీసుకరావటమే కాకుండా కార్మికుల హక్కులను కాలరాస్తున్న బీజేపీ విధానాలపై కార్మికుల ఉద్యమాలను చేపట్టాలని మేడే సందర్భంగా అంతర్జాతీయ శ్రామికదినోత్సవాన్ని గ్రామాలతోపాటు అన్ని వార్డులల్లో ఎర్రజెండాలను ఎగురవేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక చట్టాల సవరణ ద్వారా కార్మికులను యజమానులకు పెట్టుబడిదారులకు బానిసలుగా మార్చే కుట్ర జరుగుతుందన్నారు. కార్మిక చట్టాలను సవరణ చేస్తే 8 గంటల స్థానంలో 12గంటల పనిదినాలు అమలు అవుతాయని అన్నారు కార్మికులపై పనిగంటలు పెంచి పెట్టుబడిదారులకు ఆదాయాన్ని సమకూర్చడానికి కేంద్ర మే లేబర్‌కోడ్‌లను తీసుకొస్తున్నదని విమర్శించారు. కార్మికవర్గం కార్మిక చట్టాల సవరణపై తిరగబడకపోతే కార్మికులు యజమానులు పెట్టుబడిదారులకు బానిసలుగా మారాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. మే 1న అంతర్జాతీయ కార్మిక కష్టజీవుల దినోత్సవాన్ని గ్రామ గ్రామాన వాడవాడలా ఎర్రజెండాలు ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి సీపీఎం జిల్లా కార్యదర్శి మూశం రమేష్ అధ్యక్షత వహించగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి. జవ్వాజి విమల, కోడం రమణ మల్లారపు అరుణ్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు గన్నేరం నర్సయ్య అన్నల్దాస్ గణేష్ సూరం పద్మ రమేష్ చంద్ర వివిధ ప్రజా సంఘాల నాయకులు రామంచ అశోక్ సిరిమల్లె సత్యం. కుమ్మరి కుంట కిషన్‌నరేందర్ ఎస్ రాములు దినకర్ నక్క దేవదాస్ సురేష్ కమలాకర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐ బోధన ప్రారంభం

కథలాపూర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బొమ్మెన ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) సహకారంతో పాఠాలు బోధించే ప్రక్రియ ప్రారంభించారు. ఒకటి నుంచి 5వ తరగతి విద్యార్థులకు గణితం సబ్జెక్ట్‌పై బోధించారు. జిల్లాలో ఏఐ బోధనను ప్రయోగాత్మకంగా పరిశీలించేందుకు ఐదు పాఠశాలలను ఎంపిక చేశారు. హెచ్‌ఎం రవి పాల్గొన్నారు.

పాఠశాలకు ఫర్నిచర్ అందజేత

కథలాపూర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ గది ఆధునీకరణకు పూర్వ విద్యార్థి గుండేటి రాజేంద్రప్రసాద్ రూ.60 వేల విలువైన ఫర్నిచర్ విరాళంగా అందజేశారు. రాజేంద్రప్రసాద్ తల్లి గుండేటి గంగూబాయి సోమవారం ఫర్నిచర్ పాఠశాలకు అందిస్తూ కంప్యూటర్లను ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అర్జున్ పాల్గొన్నారు.

కొండగట్టులో యాచకురాలి మృతి

మల్యాల, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): దిగువ కొండగట్టులో 55 ఏళ్లలోపు వయస్సు ఉన్న గుర్తుతెలియని యాచకురాలు సోమవారం మృతిచెందింది. ఎండలతో తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతదేహాన్ని పోలీసులు జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించి మార్చురీ భద్రపరిచారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

బుగ్గారం ఏప్రిల్21 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈవో వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం మండలంలోని గోపులాపూర్ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో ముందస్తు బడిబాట కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కృష్ణకుమార్ పాల్గొన్నారు.

క్విజ్ పోటీల్లో ప్రతిభ

మల్యాల, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): జిల్లా స్థాయిలో సోమవారం నిర్వహించిన క్విజ్ పోటీలలో మండలంలో పలు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ఎంఈవో జయసింహారావు తెలిపారు. మల్యాలలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థి హిమశ్రీ ద్వితీయ, మద్దుట్ల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు హరిప్రియ, హిమవర్ష తృతీయ బహుమతులు సాధించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులను జిల్లా విద్యాధికారి రాము, మురళీమనోహరచారి, సైన్స్ అధికారి రాజశేఖర్ అభినందించారు.

●బుగ్గారం: బుగ్గారం మండలం శెకల్ల, బుగ్గారం ప్రాథమిక పాఠశాల చిన్నారులు ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారు. శెకల్ల ప్రాథమిక పాఠశాలకు చెందిన అనన్య (3వతరగతి) జట్టు ప్రథమ, బుగ్గారం ప్రాథమిక పాఠశాలకు చెందిన ముద్దం మహశ్రీ (5వ తరగతి) జట్టు ద్వితీయ బహుమతి సాధించాయి. డీఈవో రాము జ్ఞాపికలు అందజేశారు.

●వెల్గటూర్: జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో స్తంభంపల్లి ప్రాథమిక పాఠశాలకు చెందిన మన్విత్ జట్టు ప్రథమ బహుమతి సాధించారు. మన్విత్‌ను మండల విద్యాధికారి ప్రభాకర్, ప్రధానోపాధ్యాయుడు రవీందర్, అభినందించారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

వెల్గటూర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు. సోమవారం మండలం లోని కోటిలింగాల, పైడిపల్లి గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో అమ్మి ప్రభుత్వం ప్రకటించిన మద్ధతు ధరను పొందాలని కోరారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శేఖర్, ఏఎంసీ చైర్మన్ గోపిక జితేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు గోలి రత్నాకర్, గూడ రాంరెడ్డి, ఏపీఎం చంద్రకళ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ గోపాల్‌రెడ్డి, నాయకులు తిరుపతి, మెరుగు మురళి, మంజుల, వెంకటేష్, పూదరి రమేష్, సందీప్‌రెడ్డి, శ్రీకాంత్‌రావు, నరేష్, సీఈవో పూర్ణచందర్ పాల్గొన్నారు.

●ఎండపల్లి: వ్యవసాయాన్ని పండగలా మార్చి రైతు కళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆనందం నింపిందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం రోజున మండలంలోని గొడిశెలపేట, అంబారిపేట గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులను తాలు పేరుతో కటింగ్ చేస్తూ మోసం చేయవద్దన్నారు. ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. దళారులకు తక్కువ రేటుకి అమ్మి రైతులు మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దుల గోపాల్‌రెడ్డి, మండల అధ్యక్షులు తాటిపర్తి శైలెందర్ రెడ్డి, గుండాటి గోపికా జితెందర్ రెడ్డి, కందికట్ల రాజేశం, గూడ రాంరెడ్డి పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

గొల్లపల్లి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): పేదల కళ్లలో ఆనందం నింపడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం గొల్లపెల్లి ఎంపిడీఓ కార్యాలయంలో కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారం చేపట్టకా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. ప్రధానంగా మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ మహాలక్ష్మీ పథకం, స్వశక్తి సంఘాలకు వడ్డీ మాఫీ గత ప్రభుత్వ హయంలో పెండింగ్‌లో ఉన్నప్పటికి తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి క్రమం తప్పకుండా వడ్డీ మాఫీ అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, పార్టీ మండల శాఖ అధ్యక్షులు పుస్కు నిశాంత్, పురంశెట్టి గౌతం, రాజు, గంగాధర్,చసత్యనారాయణ గౌడ్, రాజ్యలక్ష్మీ, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'మున్సిపాలిటీలో సమస్యలను పరిష్కరించాలి'

జగిత్యాల, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల పాలక మండలి పదవీ కాలం ముగియడంతో ప్రస్తుతం ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో పాలన కొనసాగుతోందని, ప్రజలు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా అధికార యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ కనబరిచేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్ సత్యప్రసాద్‌కు సోమవారం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి లేఖను రాశారు. జిల్లా కేంద్రంతో పాటు సుమారు లక్షకు పైగా జనాభా కలిగియున్న జగిత్యాల మున్సిపల్ బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో త్రాగునీరు, పారిశుద్యం, వీధి దీపాల ఏర్పాటు తదితర సమస్యలను సత్వరమే పరిష్కరింపజేసే దిశగా అధికారులు స్పందించాలని కోరారు. సమస్యల పరిష్కారానికై మున్సిపల్ కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడంతో పాటు సెల్ నిర్వహణకు మున్సిపల్ పక్షాన ఒక అధికారిని బాధ్యులుగా ఏర్పాటు చేయాలని లేఖలో సూచించారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో తగిన పర్యవేక్షణతో పాటు అధికార యంత్రాంగానికి జవాబుదారి తనం ఏర్పరచడానికి తగు నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ సత్య ప్రసాద్‌కు పంపిన లేఖలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి కోరారు.

'అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి'



ర్యాలీని ప్రారంభిస్తున్న మాజీ మంత్రి జీవన్‌రెడ్డి

బీర్‌పూర్,ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి టీ. జీవన్ రెడ్డి అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు ఆరాధ్య దైవం అని అన్నారు. సోమవారం బీర్‌పూర్ మండల కేంద్రంలో జై బాపు..జై భీమ్..జై సంవిధాన్ కార్యక్రమాన్ని తెలంగాణ తల్లి చౌరస్తాలో జండా ఊపి ప్రారంభించారు. అంతకు ముందుగా ఇందిరానగర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ తల్లి చౌరస్తాలో నినాదాలు చేస్తూ రాజ్యాంగా పరిరక్షణ పాదయాత్రను శాంతిస్థూపం వద్దకు కొనసాగించారు. అనంతరం మాజీ మంత్రి జీవన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గృహాలకు ఉచిత విద్యుత్, వంట గ్యాస్ 500లకే అందిస్తున్నామన్నారు. సన్న రకాల ధాన్యానికి అదనంగా రూపాయలు 500 బోనస్ ఇస్తున్నామని గుర్తు చేశారు. అభివృద్ధి చేయాలనే సంకల్పం ఉంటే ఏ హోదా అవసరం లేదని తెలిపారు. ప్రతి ఒక్కరు రాజ్యాంగాన్ని రక్షించేందుకు కృషి చేయాలని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంలో పొందు పర్చిన నిబంధనలతోనే సమాజంలో అన్ని వర్గాల ప్రజలు రిజర్వేషన్లను, హక్కులను పొందుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్క యువత అంబేద్కర్ జీవన విధానంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ యాదవ్, మాజీ ఎంపీపీ మసర్తి రమేష్, పీసీసీ కార్యదర్శి బండ శంకర్, బీర్‌పూర్ మండల పరిశీలకులు దినేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజి రెడ్డి, ధర్మపురి మార్కెట్ కమిటి ఉపాధ్యక్షులు నర్సింహులు, కొల్వాయి సింగిలివిండో చైర్మన్ నవీన్ రావ్, మాజీ జెడ్పిటీసీ ముక్క శంకర్, మాజీ సర్పంచ్ జితేందర్ యాదవ్, సీనియర్ నాయకులు మహంకాళి రాజన్న, సారంగాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంచంద్ర రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్‌స్కూల్ ప్రవేశ పరీక్ష హాల్ టికెట్లు విడుదల

జగిత్యాలరూరల్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మోడల్ స్కూల్‌లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్ష హాల్ టికెట్‌లు ఆన్‌లైన్‌లో విడుదల చేసినట్లు కండ్లపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సరితాదేవి తెలిపారు.

ఈ నెల 27వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు 6 వ తరగతి విద్యార్థులకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 వరకు 7, 8, 9, 10వ తరగతి విద్యార్థులకు ప్రవేశ పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. కండ్లపల్లి మోడల్ స్కూల్‌లో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకున్నవారు హాల్ టికెట్‌లు డౌన్‌లోడ్ చేసుకోవాలని ప్రిన్సిపాల్ సరితాదేవి తెలిపారు.

ఉపాధి పనుల పరిశీలన

సారంగాపూర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లక్ష్మీదేవిపల్లి అటవీ ప్రాంతంలో నిర్వహిస్తున్న ఉపాధిహామీ పనులను సోమవారం జిల్లా అడిషనల్ డీఆర్డీవో మదన్ మోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చౌడారపు గంగాధర్, ఏపీవో శ్రీలత, ఫీల్డ్ అసిస్టెంట్ రవి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

సారంగాపూర్, ఏప్రిల్21 (ఆంధ్రజ్యోతి) మండంలో మంగళవానం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పర్యటించనున్నారు. వ్యవసాయశాఖ రైతు వేదికలో నిర్వహించనున్న భూ భారతి అవగాహన సదస్సు కార్యక్రమానికి హాజరుకానున్నారు. అనంతరం మండలానికి చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కలను పంపిణీ చేయనున్నారు.

అన్నదాతకు 'గుర్తింపు'

(5వ పేజీ తరువాయి)

బీమా వ్యవస్థలతో సులభంగా అనుసంధానం చేయవచ్చును. భూయజమాని, హక్కులను తేలికగా గుర్తించవచ్చును. దీనివల్ల భూ వివాదాలను అరికట్టే పారదర్శకతను పెంచేందుకు ఆస్కారం ఉంటుంది. భూ వివరాలను డిజిటల్ రూపంలో నిల్వ చేయడం సులభతరమవుతుంది.

పకడ్బందీగా నిర్వహిస్తాం

-భాస్కర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి



జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో రైతుకు యూనిక్ కోడ్ కేటాయింపు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తాం. ఇందుకు సంబంధించి ఇప్పటికే పలువురు అధికారులు హైదరాబాద్‌లో శిక్షణ పొందారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణలో జిల్లాలో కార్యక్రమాన్ని చేపడుతున్నాం. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు యూనిక్ కోడ్ కేటాయింపును సమర్థవంతంగా పూర్తి చేస్తాం.

పంచాయతీ సిబ్బందికి వేతన బకాయిలు చెల్లించాలి



ఆందోళన చేస్తున్న పంచాయతీ కార్మికులు

కొడిమ్యాల, ఏప్రిల్21(ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయతీ సిబ్బందికి పెండింగ్ వేతనాలు చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షుడు కోమటి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో మండల స్థాయి గ్రామ పంచాయతీ సిబ్బంది సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని చాలా పంచాయతీల్లో వేతనాలు అందలేదన్నారు. జనవరి, ఫిబ్రవరికి సంబంధించిన వేతనాలను బీపాస్ ద్వారా చెల్లించాలని ప్రభుత్వం గ్రాంట్ ఇచ్చినా నేటి వరకు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిబ్బంది వేతనాలు ఇవ్వాలని అడిగితే సంబంధిత అధికారులు బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ నెల 25లోగా వేతనాలను చెల్లించని పక్షంలో శాంతియుత నిరసన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు చెప్పారు. మండల అధ్యక్షుడు గుడిసె దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

టాస్క్ శిక్షణ తరగతులు ప్రారంభం

జగిత్యాల అగ్రికల్చర్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాలలో టాస్క్ ఆధ్వర్యంలో కళాశాల తృతీయ సంవత్సర విద్యార్థులకు శిక్షణ తరగతులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేంద్ర ప్రైడ్ క్లాస్‌రూం ట్రైనింగ్ ఇన్‌చార్జి చంద్రయ్య విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్ లైవ్ స్కిల్స్ ఇంటర్వ్యూ స్కిల్స్, ప్రజెంటేషన్ స్కిల్స్‌తోపాటు ఉద్యోగ అవకాశాలను వెతికే పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి టాస్క్ ట్రైనర్‌గా అమూల్య, కో ఆర్డినేటర్‌గా నీరజ, మెంటార్‌గా తిరుపతి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రహీం, వరప్రసాద్, శ్రీలత, రామచంద్రం, జమున తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే ఫ్లెక్సీలు చింపిన వారిపై చర్యలు తీసుకోవాలి

రాయికల్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): రాయికల్ పట్టణంలోని కొమురం భీం విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఫ్లెక్సీలను చించివేసినవారిపై చర్యలు తీసుకోవాలని ఎస్సై సుధీర్‌రావుకు సోమవారం కాంగ్రెస్ మండల నాయకులు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రావు, కోల శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, జక్కుల చంద్రశేఖర్, నర్సయ్య, మహేందర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

బుగ్గారం, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గోపులాపూర్‌కు చెందిన గోవిందుల మల్లేశం (58) అనే రైతు సోమవారం విద్యుదాఘాతంతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, స్థానిక ఎస్సై శ్రీధర్‌రెడ్డి వివరాల ప్రకారం.. మల్లేశం సోమవారం ఉదయం పెసరు, నువ్వుల పంటకి నీళ్లు పెట్టడానికి వెళ్లాడు. మోటర్ స్టార్ట్ చేసే సమయంలో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మల్లేశం భార్య గోవిందుల లక్ష్మి ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల అగ్రికల్చర్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో సందీప్ శాండిల్య, రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ(సీఈవో) ఆదేశాల మేరకు పట్టణంలోని స్థానిక ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో సోమవారం కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 24న డిగ్రీ కళాశాల విద్యార్థులతో పట్టణంలోని స్థానిక విరూపాక్షి గార్డెన్‌లో ఉదయం 9:30గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు అవగాహన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే విద్యార్థులు పూర్తి వివరాలకు కోఆర్డినేటర్ ఎన్‌సీసీ లెఫ్టినెంట్ అధికారి పృధ్వీరాజ్ సెల్:9963770926 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అశోక్, వైస్ ప్రిన్సిపాల్ ఆడెపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

నరసింహుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు

ధర్మపురి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని రాష్ట్ర రవాణా శాఖ జాయింట్ కమీషనర్ చిదుర రమేష్, మంచిర్యాల జిల్లా జడ్జి నాగూరి అర్పిత వేర్వేరుగా సోమవారం సందర్శించారు. ఆలయం వద్ద వారికి అర్చకులు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం వారిద్దరు స్వామి సన్నిధిలో వేర్వేరుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ వారిద్దరికి స్వామి శేష వస్త్రం, ప్రసాదాలు, చిత్రపటం అందించి ఘనంగా సత్కరించారు.

జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్, 21 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సత్తక్కపల్లి గ్రామానికి చెందిన ఆంధ్రజ్యోతి విలేకరి పెరుమాండ్ల స్వామిగౌడ్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పరామర్శించారు. ఆమె చిత్రపటానికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు కొమిరెడ్డి కరంచంద్, విజయ్‌ఆశాద్‌లు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, మాజీ సర్పంచ్ కట్టా శ్రీధర్, ఆరెళ్ల రాజాగౌడ్, గంగాధర్, అశోక్, లింగారెడ్డి, నరేందర్, వెంకట్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి చెక్కు అందజేత

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి) : మండలంలోని అమ్మక్కపేట గ్రామానికి చెందిన రైతు పిట్టల లింగన్న ఇటీవల ఆత్మహత్య చేసుకోగా వారి కుటుంబ సభ్యులకు బీఆర్‌ఎస్ పార్టీ తరఫున లక్ష రూపాయల చెక్కును ఎమ్మెల్యే సంజయ్ సోమవారం వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు లింగన్న రుణమాఫీ కాలేదన్న బెంగతో ఆత్మహత్య చేసుకోవడం బాధకరమన్నారు. రుణమాఫీ కాక రైతులు ఆత్మహత్య చేసుకుంటున్న ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు నేమూరి సత్యనారయణ, జాజాల జగన్‌రావు, జెడి సుమన్, చిన్నారెడ్డి, అలిశెట్టి మోహన్ పాల్గొన్నారు.

విద్యార్థులు పరీక్షల్లో రాణించాలి

జగిత్యాల అగ్రికల్చర్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): పోటీ పరీక్షలు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీస్తాయని ఈ పోటీ పరీక్షలు విద్యార్థులకు ఓ గీటురాయి అని జిల్లా విద్యాశాఖ అధికారి రాము అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభా నైపుణ్యాలను వెలికి తీయాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రీయ ఆవిష్కార్ లో భాగంగా జగిత్యాల సమగ్ర శిక్ష, విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో ప్రాథమిక పాఠశాలల్లో 3,4,5 తరగతులకు ఉన్నత పాఠశాలకు చెందిన 8,9 వ తరగతి విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల ముగింపు కార్యక్రమానికి డీఈవో రాము హాజరై ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

ముడుపుల సొమ్ముల లెక్కింపు

మల్యాల, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): వారం రోజుల క్రితం కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానంలో నిర్వహించిన చిన్న జయంతి సందర్భంగా భక్తులు మొక్కుల రూపేణా చెల్లించుకున్న ముడుపుల ఆదాదాయాన్ని సోమవారం దేవస్థానం అధికారులు లెక్కించారు. ఈ లెక్కింపు ద్వారా రూ.లక్షా 65 వేల 409 ఆదాయం సమకూరినట్లు ఈవో శ్రీకాంత్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు రాజమౌళి, సునీల్, చంద్రశేఖర్, హరిహరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) కార్యవర్గానికి సన్మానం

మెట్‌పల్లిటౌన్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి) : టీయూడబ్ల్యూజే ఐజేయూ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బూరం సంజీవ్‌ను, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీంను, ఉపాధ్యక్షులు జంగం విజయ్,సాజిద్ పాషాతోపాటు ఇతర కార్యవర్గ సభ్యులను సోమవారం మెట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ పట్టణ అధ్యక్షుడు ఖుతుబ్ పాషా, సేవదళ్ రాష్ట్ర కార్యదర్శి అందె మారుతి, కూన రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి అవసరం ఉంటే మున్సిపాలిటీలో సంప్రదించాలి

- మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్

కోరుట్ల, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని తాళ్ల చెరువు పూడిక తీత పనులలో మట్టి కావాల్సిన వారు కోరుట్ల మున్సిపాలిటీ కార్యాలయంలోని ఇంజనీరింగ్ సెక్షన్ కార్యాలయంలో సంప్రదించాలని సోమవారం కమిషనర్ మారుతి ప్రసాద్ తెలిపారు. అవసరం ఉన్న వారు ఒక క్యూబిక్ మీటర్ మట్టికి రూ.162.56పైసలు డీడీని అందజేయాలని సూచించారు. నల్ల రేగడి మట్టి పంటలకు ఎరువుగా ఉపయోగపడుతుందని, అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

యూడైస్ వివరాల పరిశీలన

బుగ్గారం ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల యాజమాన్యాలకు సంబంధించిన యూడైస్ సమాచారాన్ని థర్డ్ పార్టీకి చెందిన డీఎడ్ విద్యార్థుల ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని వెలుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిన్నపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో సర్వే నిర్వహించారు. అయా పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు యూడైస్ ప్లస్(డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్ పోర్టల్)లో బడులకు సంబంధించిన వివరాలు నమోదు చేశారు. మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో పాఠశాలలను సందర్శించి వివరాలు సరిగా ఉన్నాయా లేదా పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి, షబానా సుల్తాన, సీఆర్పీ పురుషోత్తం పాల్గొన్నారు.

బాలికల భవితకు ప్రత్యేక ప్రణాళిక

● కేజీబీవీల్లో ప్రత్యేక కార్యక్రమాలు



కుమ్మరిపల్లి కేజీబీవీ

వెల్గటూర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): బాలికలు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించేలా వారి బంగారు భవితను తీర్చిదిద్దేలా రాష్ట్ర విద్యాశాఖ ప్రత్యేక ప్రణాళికకు శ్రీకారం చుట్టింది. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో చదువుకుంటున్న బాలికల భవితకు భరోసా కల్పించడమే ధ్యేయంగా అన్ని కేజీబీవీలలో కార్యక్రమాలు చేపట్టేలా ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో వార్షిక పరీక్షలు ముగిసిన వెంటనే జిల్లాలోని 16 కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో జిల్లా విద్యాశాఖ అధికారి రాము ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యక్రమాలను ప్రారంభించారు. జిల్లాలో 16 కస్తూర్బా గాంధీ విద్యాలయాలు ఉండగా ఇందులో 5474 మంది విద్యార్థినులు చదువుకుంటున్నారు. వీరిలో ఇంటర్, పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు పూర్తి కావడంతో ఇళ్లకు వెళ్లిపోయారు. మిగిలిన 6 నుంచి 9 తరగతి వరకు చదువుకుంటున్న విద్యార్థినులకు వారం రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ఈ నెల 22 వరకు ప్రతీ రోజు ఒక కార్యక్రమాన్ని చేపట్టేలా ప్రణాళికను రూపొందించి అమలు పరుస్తున్నారు. ఈ నెల 18న బాలికలు తమకు నచ్చిన కథలను తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో రాయడం, చదవడం కార్యక్రమాలు నిర్వహించారు. 19న స్పోకెన్ ఇంగ్లిష్, భావవ్యక్తీ కరణ నైపుణ్యాలు నేర్పించారు. 20న విద్యార్థులు తాము కలలు కంటున్న కెరీర్ ఎలా ఉండాలో నేర్పించారు. 21న కేజీబీవీల్లో చదివిన విద్యార్థుల విజయగాథల్ని సీఆర్పీలు వివరిస్తూ బాలికలలో ప్రేరణ కల్పించారు. 22న పేరెంట్, టీచర్స్ మీటింగ్ నిర్వహించి విద్యార్థినులకు ప్రగతి పత్రాలు అందజేయనున్నారు.

కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహిస్తున్నాం

- జిల్లా విద్యాధికారి రాము

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో చదువుకుంటున్న బాలికలకు విద్యాశాఖ రూపొందించిన ప్రత్యేక కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహిస్తున్నాం. విద్యార్థినిలు అన్ని రంగాల్లో రాణించాలన్న లక్ష్యంతో రూపొందించిన రోజు వారీగా కార్యక్రమాలు కేజీబీల్లో కొనసాగుతున్నాయి. వచ్చే ఏడాది విద్యార్థినుల సంఖ్య మరింత పెరిగేందుకు దోహదపడుతుందని ఆశిస్తున్నాం.

'బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు తరలిరావాలి'



కోరుట్లలో ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ఎమ్మెల్యే సంజయ్

మెట్‌పల్లిటౌన్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి) : వరంగల్‌లో ఈనెల 27న నిర్వహించే బీఆర్‌ఎస్ రజతోత్సవ వేడుకకు తరలిరావాలని కోరుతూ సోమవారం ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కోరారు. ఆయన ఈ మేరకు పట్టణ గీత కార్మిక సంఘం అధ్యక్షులు పూదరి సుధాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో సంఘం సభ్యులను కలిసి సభకు రావాల్సిందిగా ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు, నాయకులు కిషోర్, మేడిచెల్మెల నాని, నోముల శివ పాల్గొన్నారు.

●కోరుట్ల: బీఆర్‌ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పట్టణంలోని వివిధ కుల సంఘాలను కలుస్తూ ఆహ్వాన పత్రికలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, నాయకులు పాల్గొన్నారు.

●కొడిమ్యాల : మండలంలోని హిమ్మతురావుపేట గ్రామంలో బీఆర్‌ఎస్ రజతోత్సవ సభ వాల్ పోస్టర్‌ను మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ ఆవిష్కరించారు.

●మల్యాల:మల్యాలలో సోమవారం మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలతో బీఆర్‌ఎస్ రజతోత్సవ సభపై మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ కొండపల్కుల రామ్మోహన్‌రావు, మాజీ ఎంపీపీ తైదల శ్రీలత పాల్గొన్నారు.

●రాయికల్: బీఆర్‌ఎస్ సభను విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు బర్కం మల్లేశ్ యాదవ్, పట్టణ, మండల కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి అన్నారు.

● సంక్షిప్తం..

●ధర్మపురి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి మండలంలోని కమలాపూర్, నాగారం గ్రామాల్లో ధర్మపురి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం మండల తహసీల్దార్ కృష్ణచైతన్యతో కలిసి ధర్మపురి పీఏసీఎస్ చైర్మన్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి ప్రారంభించారు.

●పెగడపలి: మండలంలోని వెంగళాయిపేట, బతికెపల్లి, సుద్దపల్లి, లింగాపూర్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా సహకార శాఖ అధికారి మనోజ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు గౌడ్‌లు ప్రారంభించారు.

●రాయికల్: భూపతిపూర్ గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సోమవారం సహకార సంఘం అధ్యక్షుడు ఏనుగు ముత్యం రెడ్డి ప్రారంభించారు.

●ఇటిక్యాల గ్రామంలోఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని వసుంధర గ్రామైక్య సంఘం సభ్యులు ప్రారంభించారు.

●మల్లాపూర్: మండలంలోని పాత దాంరాజుపల్లి, కొత్తదాంరాజుపల్లి గ్రామల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ చైర్మన్ అంతడ్పుల పుష్పలత, నర్సయ్యలు ప్రాంభించారు.

●మెట్‌పల్లి రూరల్: పంట నష్టపోయిన రైతులకు పరిహారం త్వరగా అందేలా చూడాలని కలెక్టర్ సత్య ప్రసాద్‌ను మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ కోరారు. మండలంలో కలెక్టర్‌కు పలువురు నాయకులు వినతులు అందజేశారు.

●ధర్మపురి: ధర్మపురి మండలంలోని రాజారం గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బడి బాట కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సాదు శ్రీకాంత్, జడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం వెంకటరమణ పాల్గొన్నారు.

●పెగడపలి: బతికెపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారంపై హోమియోపతి డాక్టర్ అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో డీపీఎం శివ కుమార్ పాల్గొన్నారు.

●రాయికల్: ఒడ్డెలింగాపూర్‌లో గల అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాస వేడుకలు నిర్వహించారు.